విద్యార్థులు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి

విశాలాంధ్ర - ఆమదాలవలస : విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆముదాలవలస జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్ మణి అన్నారు. సోమవారం స్థానిక లక్ష్మీ నగర్ పాఠశాలలో న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి న్యాయవ్యవస్థ అందుబాటులో ఉంటుందని తెలిపారు. బాలల హక్కులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. న్యాయ విజ్ఞానం కార్యక్రమంలో భాగంగా విద్యా ర్థులు అప్పీలు లేని తీర్పు- లోకదాలతో తీర్పు, అందరికీ న్యాయం - అందుబాటులో న్యాయం, సమన్యా యం - సత్వర న్యాయం, అంశాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. బార్ కౌన్సిల్ అధ్య క్షురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో సభ నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో న్యాయవాదులు గోవిందరావు, కే. త్రినాథ రావు, వి రాజేశ్వ రరావు, పి.అమ్మన్ నాయుడు, బి. మోహన్ రావు, ఎస్. ప్రసాద రావు, శ్రీ హెచ్. అచ్చం నాయుడు, పి మోహన్ రావు, బి జోగారావు స్టేషను హౌస్ ఆఫీసర్, ఆమదాల వలస కోర్టు సిబ్బంది పోలీస్ శాఖ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థుల రక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం కలెక్టరేట్ : జిల్లా లోని ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు గతం లో జరిగిన ఫుడ్ ఫాయిజన్ లాంటి సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ లాఠ కర్ ను రైతు కులీ సంఘం జిల్లా కార్యదర్శి తాండ్ర అరుణ కోరారు. ఈ మేరకు సోమవారం స్పందనలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాకు తలమానికం అయిన ట్రిపుల్ ఐటీ లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి వారి ఆరోగ్యం, విద్యకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని కోరారు. అక్కడ బోజనాలు కాంట్రాక్ట్ కు అప్పగించ కుండా ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. విద్యార్థులకు మంచి ఆహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించి వారి కి బంగారు భవిష్యత్తు అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పి. పోలారావు, ఏస్.లక్ష్మీనారాయణ, డి.కృష్ణారావు, తావితమ్మ, నాయుడు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో చదువుకోవాలి

రాష్ట్ర మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర - పలాస : విద్యార్థులు విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో చదువుకోవాలని, అప్పుడే ఉన్నతస్థాయికి చేరుకో గలమని రాష్ట్ర మత్స్య, పశుసంవర్థక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. సోమవారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన ప్రపంచ బాలల దినోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత మాజీ ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ చదువుకోవాలని, అప్పుడు విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరుకొగలరని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఇష్టమైన రంగంలో ప్రోత్సహం ఇస్తే మరింత ఎక్కువ ప్రతిభ కనబరుస్తారని అన్నారు. నగరాలకు పరిమితమైన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నేడు మారుమూల గ్రామమైన పలాసలో ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని, దీనిని ఏర్పాటు చేసిన యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని, ప్రయోగాలను పరిశీ లించారు. కార్యక్రమంలో పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం, రిటైర్డ్ ఎం.ఇ.వో కృష్ణప్రసాద్‌లు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితునికి స్మాల్ సర్వీస్ టు సొసైటీ ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - అరసవల్లి : అరసవల్లికి చెందిన పొట్నూరు ధరనేశ్వరరావుకి రెండు కిడ్నీలుతో పాటు లివర్ సమస్య కావడంతో స్థానికంగా చికిత్స పొందుతూ, డయాలసిస్ చేసుకుంటున్నారు. పెద్ద కొడుకు కూడా కిడ్నీ సమస్యతో బాధపడుతుండటంతో కుటుంబం మొత్తం దుఃఖంతో కుమిలిపోతున్నారు. చిన్నకొడుకు డెలివరీ బాయ్ గా పని చేస్తూ చాలీ చాలని డబ్బులతో అతి కష్టం మీద కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఈ దయనీయ పరిస్థితిని తెలుసుకున్న స్మాల్ సర్వీస్ టు సొసైటీ, దాతలు తరపున 11,200 రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ దాతలు ఎవరైనా వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. తెలుసుకున్న స్మాల్ సర్వీస్ టు సొసైటీ, దాతలు తరపున 11,200 రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ దాతలు ఎవరైనా వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్ మరియు చరణ్ పాల్గొన్నారు.

పేదలు కడుతున్న ఇళ్లలో ప్రభుత్వం వాటా ఎంత : జనసేన



విశాలాంధ్ర - కోటబొమ్మాళి : జగనన్న కాలనీలో పేదలు కడుతున్న ఇళ్లకు ప్రభుత్వ వాటా ఎంతో దీనిపై ప్రజా ప్రతినిధులు, అధికారులు వెంటనే శ్వేతా పత్రం విడుదల చేయాలి మండల జనసేన నాయకులు పల్లి కోటేశ్వరరావు, సుధీర్‌లు అన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు మండలం కురుడు పంచాయతీలో ప్రభుత్వం అందజేసిన జగనన్న ఇళ్ల స్థలాలను జనసేన నియజకవర్గం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద విడుదల చేస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్నట్టు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న 1.80 లక్షల రూపాయల పునాది వరకు కూడా రావడం లేదని లబ్ధిదారులు వాపుతున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, సంతోష్, వినోద్, రమేష్, చందు, ప్రసాద్, జనార్దన్, శ్రీను, ఉదయ్, పవన్, జన సైనికులు , లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలపై 'బగ్గు' ఫిర్యాదు

విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో గతంలో ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేసిన ఎర్రంనాయుడు చిల్డ్రన్స్ పార్క్‌ను కొందరు వ్యక్తులు అర్ధరాత్రి కూల్చి వేసిన ఘటనపై ఫిర్యాదు చేసినా ఇంతవరకూ జిల్లా అధికారులు స్పందించకపోవటం విచారకరమని మాజీ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. సోమవారం ఆయన శ్రీకాకుళం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలాకి మండలంలోని రైతాంగానికి వేరుశెనగ విత్తనాలు సకాలంలో అందక పడుతున్న ఇబ్బందులను ఆయన వివరించారు. ఈ కార్య క్రమంలో దేశం ప్రతినిధులు, జల్లు చంద్రమౌళి, జామి వెంకట్రావు, రోణంకి కృష్ణంనాయుడు, పూతి రమణ, శిమ్మ చంద్రశేఖర్, పీస కృష్ణ, గొద్దు చిట్టిబాబు, వూణ్ణ వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సంగమేశ్వర ఆలయ అభివృద్ధి కృషి

స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - వంగర / రేగిడి : పవిత్ర పుణ్యక్షేత్రం సంగ మేశ్వర ఆలయ అభివృద్ధికి రూ. కోటి మంజూరైనట్లు స్పీకర్ తమ్మినేని శీతారం తెలియజేశారు. సోమవారం నాడు సంగమేశ్వరుని ఆలయంలో కుటుంభ సమేతంగా అభిషేకం చేశారు. అభిషేకం పూర్తియిన అనంతరం ఆయన ఆలయం వద్ద ఆయన విలేఖర్లతో మాట్లాడారు. త్రివేణి సంగమం వద్ద బలరామ స్వామి నిర్మించిన ఈ ఆలయం అభివృద్ధికి సీజీఎఫ్ నిధుల నుండి కోటి రూపాయలు మంజూరైనట్లు చెప్పారు. ఈ నిధులు విడుదలకు మీరు 10 శాతం, అంటే 10లక్షల రూపా యలు చెల్లించవలసి ఉంటుందన్నారు. గతంలో నూటికి 20 శాతం నిధులు చెల్లించవలసి ఉండేదని, ప్రస్తుతం అంత నిధులు చెల్లించకుండా చేశామన్నారు. ఈ కోటి రూపాయలతో అభివృద్ధి పనులు చేపడు తుండగా, మరలా ఆలయం వద్దను ఇంకనూ భక్తులకు అవసరమైన భవనాలు, తదితర వాటి కోసం స్థానిక శాసనసభ్యులుతో కలసి మీరు తీర్మానాన్ని పంపిస్తే అవసరమైన నిధులు మంజూరు చేసేటట్లు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. భక్తుల సౌకర్యార్థం అవస రమైన అభివృద్ధి పనులకు నిధులు మంజూ రైనట్లు చేస్తానన్నారు. శివాలయం నుంచి త్రివేణి సంగమం వరకూ రోడ్డు నిర్మాణంనకు నిధులు మంజూరు చేయించేటట్లు చూడాలని ఆలయ చైర్మన్ బోను ఆనందరావు, ఎంపీపీ సురేష్ ముఖర్జీ స్పీకర్‌ను కోరారు. మంజూరైన నిధులతో ఆలయం సమీపంలో 20 వరకూ మరుగుదొడ్లు, స్త్రీలు బట్టలు మార్చు కునేందుకు చిన్న గదులు నిర్మించాలని ఆలయ చైర్మెన్ ఆనంద రావుకు తమ్మినేని సూ చించారు. సంగమే శ్వర ఆలయానికి 47 ఎకరాల భూమి వున్నప్పటికీ తగిన ఆదాయం రావటంలేదని విలేఖర్లు అడిగిన ప్రశ్నకు స్పీకరు అవసరమైన చర్యలు తీసుకొంటానని జవాబిచ్చారు.

మహిళలు 'ఉపాధి' అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - నరసన్నపేట : మహిళలు ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలిని శ్రీ సత్యసాయి సేవా ఆర్గనైజేషన్స్, జిల్లా అధ్యక్షులు, వై.లింగరాజు అన్నారు. సోమవారం స్థానిక మారుతీ నగర్‌లో వున్న భగవాన్ శ్రీ సత్యసాయిబాబా సేవా మందిరంలో గత మూడు నెలల నుండి కుట్టు మిషన్‌లో శిక్షణ పొందిన 60 మంది మహిళలకు ధృవపత్రాలు అందచేశారు. ఈ సంధర్బంగా జిల్లా అధ్యక్షులు, లింగరాజు మాట్లాడుతూ లవ్ ఆల్ సెర్వ్ ఆల్ అనే సత్యసాయిబాబా నినాదాన్ని మనం అందరం పాటించాలని, ధర్మయుక్తమైన జీవితాన్ని గడుపుతూ మహిళలు తాము నేర్చుకున్న విద్యతో ప్రతీ ఒక్కరికీ సహయమందించి, ఆదర్శ మహిళలుగా గుర్తింపు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జోనల్ కన్వీనర్, వి.వి.ఎస్.ఎన్.మూర్తి, స్పిర్చివల్ కోఆర్డినేటర్, టి.ఎస్.ఎన్.మూర్తి, మారతీనగర్ సాయి మందిరం కన్వీనర్, ఎం.ఎల్.నాయుడు, జిల్లా మహిళా సేవాదళ్ ఇంఛార్జ్, అమ్మయమ్మ, శిక్షణ పొందిన మహిళలు, అమ్ములు, అనిత, నీరజలక్ష్మీ, సంతోషి, రామలక్ష్మీ, ధనలక్ష్మీ, నవ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'గడపకు గడపకు మనప్రభుత్వం'



విశాలాంధ్ర - టెక్కలి : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా టెక్కలి మేజర్ పంచాయతీ సచి వాలయం-3, టెక్కలి గ్రామంలో సర్వమంగళ వీధి, కొండవీధిలో సోమ వారం రాష్ట్ర శాసన మండలి సభ్యులు దువ్వాడ. శ్రీనివాస్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి వారి సమ స్యలను తెలుసుకుని తక్షణమే పరిష్కారమయ్యే విధంగా అధికారులకు ఆదేశాలను జారీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఆట్ల. సరోజినమ్మ, ఉపాధ్యక్షులు పేరాడ. రమేష్, మన్నేల. కిషోర్, పిఎసిఎస్ అధ్యక్షులు పొన్నాన. జనకమోహన్ (చంటి), టెక్కలి మండల ప్రత్యేక ఆహ్వానితులు నాగళ్ళ.శంకర్, మేజర్ పంచాయతీ సర్పంచ్ గొండేల. సుజాత, ఉప సర్పంచ్ గండి. విశ్వశాంతి రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వాకాడ. శ్రీధర్, వార్డు సభ్యులు ఆట్ల. రవి, టెక్కలి మండల పార్టీ అధ్యక్షులు బగాది. హరి,వైశ్య సంఘం అధ్యక్షులు వారణాసి పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారులు పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర - కంచిలి : మండలంలోని కొల్లూరు రైతు భరోసా కేంద్ర పరిధిలోగల కర్తలి గ్రామంలోని వరి పంట పొలాలను సోమవారం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖాధికారులు పరిశీలన చేశారు. ఈ ప్రాంతంలో వరి పంటకు సుడిదోమ ఆశించి నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో అధికారులు పరిశీలనకు వచ్చారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు చిట్టిబాబు, త్రినాద్ స్వామి తదితరులు మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తాము సూచించిన రసాయన మందులను ఉపయోగించి సుడిదోమ ను నివారించవచ్చని తెలిపారు. సుడి దోమ నివారణకు అవసరమైన చర్యలను గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు సిహెచ్ వెంకటరావు, కె జగన్మోహన్రావు, స్థానిక వ్యవసాయాధికారి ధనంజయం, సిబ్బంది, రైతులు, సర్పంచ్ ప్రతినిధి పైల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సర్కారు వైఖరిపై జనసేన నిరసన

విశాలాంధ్ర - పొందూరు : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు "జగనన్న ఇల్లు- పేదలందరికీ కన్నీళ్లు "అనే కార్యక్రమంలో భాగంగా రెండో రోజు మండలం కొంచాడ, రెడ్డి పేట గ్రామాల్లో గల జగనన్న ఇల్లు లేఅవుట్లను పరిశీలించారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా కార్యకర్తలు నినాదాలు చేశారు. ఇప్పటికైనా సరవేగంగా నిర్మాణాలు చేపట్టి పేదలకు వసతిని కల్పించాలని వారు కోరారు. ఈ కార్య క్రమంలో మండల జనసేన అధ్యక్ష కార్యదర్శులు కొంచాడ చిన్నమనాయుడు, అప్పలనాయుడు, శివ, బాబురావు, సాయి,బాలు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు



విశాలాంధ్ర - సీతంపేట : మండలం సోమ గండి సచివాలయం పరిధిలో గడపగడపకి మన ప్రభుత్వంలో భాగంగా పాలకొండ ఎమ్మెల్యే కళావతి ఆధ్వర్యంలో పేద ప్రజ లందరికీ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు నేరుగా అందుతూ న్నాయ అని అడిగి తెలుసు కున్నారు. ఇది పేదల ప్రభు త్వం ప్రతి కుటుంబం సంతో షంగా ఉండే విధంగా ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆకాంక్ష అని తెలిపారు. సోమవారం పంచాయతీ పరిధిలో గల ఎర్ర కువ్వారి గూడ, అక్కన్నగూడ, గొయ్యి గూడ, కంబగూడ, మెట్టుగూడ గ్రామాల్లో ఎమ్మెల్యే కళావతి పర్య టించారు. ఈ కార్య క్రమంలో సీతంపేట ఎంపీపీ బి.ఆదినారాయణ, పాల కొండ ఎంపీపీ సుధా భాను, పాలకొండ 13వ వార్డు కౌన్సి లర్ భాసూరు కాంతా రావు, ఏఎంసీ చైర్మన్ మోహన్ రావు, ఎస్ గోపాల్ పాల్గొన్నారు.

'గడప గడపకు మన ప్రభుత్వం' కి విశేష స్పందన

విశాలాంధ్ర - పాలకొండ : సీతంపేట మండలం, సోమగండి పంచాయతీ పరిధిలో అక్కన్న గూడ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి సోమవారం గడప గడపకు కార్యక్రమం నిర్వ హించారు. అధిక సంఖ్యలో గిరిజనులు . ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జనరంజకమైన పరిపాలన అందిస్తున్నారని, అభివృద్ధి ఫలాలను ప్రజలు అందుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈమె తోపాటు పాలకొండ నగర పంచాయతీ 13వ వార్డు ఏక్రగీవ మున్సిపల్ కౌన్సిలర్ బాసూరు కాంతారావు ఉన్నారు.

జగనన్న ఇల్లు నిర్మించుకోలేక లబ్ధిదారుల అవస్థలు

విశాలాంధ్ర - కవిటి : జగనన్న ఇల్లు నిర్మించుకోలేక లబ్ధిదారుల నానా అవస్థలు పడుతున్నారని ఇచ్ఛాపురం జనసేన పార్టీ ఇంఛార్జి దాసరి రాజు ఆరోపించారు. జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జగనన్న ఇల్లు పేదల కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా సోమవారం జనసేన నాయకులతో కలిసి దాసరి రాజు కవిటి మండలంలోని టిడ్కో కాలనీలు, జగనన్న కాలనీలు సందర్శించారు. కవిటి మండలంలో పాత కొజ్జిరియా,కవిటి పంచాయతీ-2 లోని బొర్ర పుట్టుగ, కవిటి లో జగనన్న కాలనీలు, టిడ్కో గృహాలను పరిశీలించారు. అనంతరం దాసరి రాజు మాట్లాడుతూ కవిటి మండలం లో వైసీపీకి చెందిన ప్రధాన నాయకులు ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటం చేస్తున్న జగనన్న కాలనీలు నిర్మాణ పనులు ఒక్క శాతం కూడా నిర్మాణ దశకు చేరలేదని,కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను దారి మళ్లించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి నాగుల హరి బెహరా, పనపాన లింగరాజు, ఇచ్ఛాపురం మున్సిపాలిటీ 10 వార్డ్ ఇంఛార్జి రోకళ్ళ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నులకజోడులో 'ఫ్యామిలీ ఫిజీషియన్'

విశాలాంధ్ర - భామిని : బత్తిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల నులకజోడు గ్రామంలో వైద్యధికారి కొండపల్లి రవీందర్ ఆధ్వర్యంలో సోమ వారం ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆంగన్వాడీ సందర్శించి గర్భిణీలు, బాలింతలు ఆరోగ్య వివరాలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వైద్య శాఖ ఆదేశాలు మేరకు ఫ్యామిలీ పిజిషియన్ కాన్సెప్ట్ తో ఇంటింటికీ వైద్య సేవల అందించి దీర్ఘకాలిక రోగులకు 104 సిబ్బంది మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో 104 వైద్యధికారి శంకరరావు సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

విశాలాంధ్ర - భామిని : ప్రతి పక్ష తెలుగు దేశం పార్టీ తప్పుడు ప్రచారాలు మాను కోవాలని సర్పంచ్ కొండగోర్రి మంగ హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం ఆమె మాట్లాడుతూ మనిగ పంచాయతీ పరిధిలో యటం గూడ గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే విస్వసరాయి కళావతి, అధికార ప్రభుత్వం పై రహదారి పనులు, అభివృద్ధి పనులు చేయలేదంటూ తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని దీనిపై పత్రిక ముఖంగా ఖండిస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కొండగోరి చంటి, మండంగి గజపతి, సీమల సింహచలం తదితరులున్నారు.

రైతు సేవా సహకార వారోత్సవాలు

విశాలాంధ్ర - రణస్థలం : మండల కేంద్రంలో 69వ సహకార వారోత్సవాల సందర్భంగా రైతు సేవా సహకార సంఘం రణస్థలం ఆవరణలో అధ్యక్షులు కరిమజ్జి భాస్కర రావు, సంఘ మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్.మార్కండేయ స్వామి, జండా ఎగురవేసి జెండా వందనం గావించారు. ఈ కార్యక్రమం లో సహకార అసిస్టెంట్ రిజిస్ట్రార్ జి.వి.రమణమూర్తి, సంఘ సిబ్బంది బొంతు శ్రీధర్, పిషిని సూర్యనారాయణ, శ్రీ పైడి శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

కుల ధృవీకరణను మంజూరు చేయండి

విశాలాంధ్ర - మెళియాపుట్టి : బెంత ఒరియా కులానికి చెందిన తమను ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేయాలని పద్ద గ్రామస్తులు తహసిల్దార్ సరోజినీకి కోరారు. సోమవారం కార్యాలయంలో జరిగే స్పందన కార్య క్రమంలో భాగంగా పద్ద గ్రామానికి చెందిన వారు తహ సిల్దార్ వారికి కలిసి బెంతు ఒరియా కులస్తులకు సంబంధించిన అనేక అంశాలను తెలియ జేస్తూనే బెంతు ఒడియా కులానికి చెందిన తమకు ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని కోరుతూ వివిధ అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. తహసిల్దార్ కు కలిసిన వారిలో సర్పంచ్ రామచంద్ర మజ్జి, బెంతు ఒరియా జిల్లా సంయుక్త కార్యదర్శి రామారావు మజ్జి, బిరాక్సిన్ దడోయ్ తదితరులున్నారు.

అప్రెంటిస్‌తో మెరుగైన ఉపాధి అవకాశాలు

విశాలాంధ్ర - ఎచ్చర్ల : అప్రెంటిస్ తోనే మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని జిల్లా ఐటిఐ అడ్మిషన్ల కన్వీనర్ స్థానిక ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ కెఎస్ శ్రీనివాసరావు అన్నారు. ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటిఐ లో సోమవారం అప్రెంటిస్ మేళాను నిర్వహించారు. ఈ మేళాలో మొత్తం 138 అభ్యర్థులు హాజరకాగా, 35 మందికి వివిధ కంపెనీల్లో అప్రెంటిస్ కల్పించారు. అరబిందో ఎన్ఎసిఎల్ శ్యామ్ ఫిస్టన్స్ స్మార్ట్ కం తదితర కంపెనీలో వీరికి అప్రెంటిస్ కల్పించారు. అలాగే షిరిడి సాయి ఎలక్ట్రానిక్స్ ఎస్ ఎస్ ఈ కడవ లో ఉద్యోగాలకు నిర్వహించిన జాబ్ మేళాలో 23 మందిని ఎంపిక చేశారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు 12 వేల రూపాయలు జీతం రాయితీతో కూడిన భోజనం, ఉచిత వసతి కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ట్రైనింగ్ ఆఫీసర్ కృష్ణ కేశవ్, వివిధ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

పంట రక్షణ ప్రధానం : త్రినాథస్వామి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ఎంతో శ్రమించి విత్తనాలు నాటిన రైతులు పంట చేతికి అందేదాక తగిన రక్షణ చర్యలు తీసు కుంటుండాలని, ఎప్పడికప్పుడు పంటను పరిశీలించు కోవడం ముఖ్యమని వ్యవసాయ శాఖ ఉప సంచాలకులు త్రినాథస్వామి అన్నారు. సోమవారం సోంపేట ఏ.డి.ఏ జగన్మోహన రావు, జిల్లా వనరుల కేంద్రం ఏ.డి.ఏ వెంకటరావు, శాస్త్రవేత్త చిట్టిబాబు, స్థానిక మండల వ్యవసాయాధికారిణి శ్రీదేవిలతో కలిసి మండలంలో తేలుకుంచి గ్రామంలో వరి పైరులు పరిశీలించారు. వరిక్షేత్రాలను పరిశీలించి మండలంలో సుడిదోమ బెడద అంతగా లేదని, ఎక్కడైన ఉంటే తక్షణం నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటి పరిస్థితులో పంట రక్షణ చాలా ప్రధానమైందని తెలిపారు. సుడిదోమ నివారణకు రైతులు ఇమిడక్లోప్రిడ్ ఎథిప్రోల్‌లు కలిపి 50గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి చల్లాలని, లేదా టెఫ్లూమైజోప్రిమ్ 10ఈ.సి 100మిల్లీ లీటర్ల ద్రావణాన్ని 200 లీటర్ల నీటిలో లేదా పైమెట్రోజైన్ 120 గ్రాములు లేదా డైనోటెఫురోన్ 20ఎస్.జి 80 గ్రాములను 200లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయడం మంచిదని రైతులకు వివరించారు.

శ్రీ ముఖలింగేశ్వర స్వామిని దర్శించుకున్న కృష్ణదాస్

విశాలాంధ్ర - జలుమూరు : పవిత్ర కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా జలుమూరు మండలంలో దక్షిణ కాశీగా వెలు గొందుతున్న శ్రీముఖ లింగంలోని శ్రీ ముఖలింగేశ్వర స్వామిని నరసన్నపేట శాసన సభ్యులు ధర్మాన కృష్ణ దాస్, పద్మప్రియ దంపతులు దర్శించుకున్నారు.

అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర - నందిగాం : మానవ సేవ్ మాధవ సేవ అని భావించి దానికి అనుగుణంగా నేటికి 46 నిరుపేద కుంటుబలకు ఆర్థిక సహాయం చేశామని అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ వారు తెలియజేశారు. మండలం దిమిలాడ కి చెందిన జాయి శివాజీ కుమార్తె, జాయి శ్రీ విద్య ఇటీవీల కాలంలో ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న. ఈ విషయం తెలుసుకున్న అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. అని గ్రూప్ అధ్యక్షులు ఉదయ్ సాగర్ సభ్యులు అనిల్, హర్షవర్ధన్, ప్రవీణ్, ఆజాద్, సూరిబాబు, పాపారావు మణికంఠ మిగిలిన సభ్యులు తెలియజేశారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - మందస : విద్యుదాఘాతానికి గురై వ్యక్తి మృతి చెందిన విషాదకర సంఘటన మందస పట్టణం బోయివీధిలో సోమవారం చోటు చేసుకుంది. బోయివీధిలో నివాసముంటున్న అంకరబోయిన అప్పల స్వామి (53) వేకువజామున బహిర్భూమికి వెళ్తున్న సమయంలో ప్రమాదవ శాత్తు కింద తెగి పడి ఉన్న విద్యుత్ తీగలు తగలడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. మృతుడు అప్పలస్వామి టీ దుఖాణం నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. కుటుంబ పెద్ద అప్పలస్వామి మృతి చెందడంతో భార్య రాధ బోరున విలపిస్తుంది. పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం నౌపడ గ్రామానికి చెందిన పిన్నింటి ఎండయ్య రెడ్డి (64) చెరువులో పడి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎండయ్య ఈ నెల 11వ తేదీన కాలకృత్యాలు తీర్చుకునేందుకు, నౌపడలో చర్చి వెనుక ఉన్న చెరువువైపు వెళ్ళి అందులో జారిపడ్డాడు. ఆసమయంలో ఎవరూ లేకపోవడం మృతదేహం నీటిలో మునిగిపోయింది. తర్వాత కుటుంబ సభ్యులు మూడు రోజులు పాటు బంధువుల ఇళ్లల్లో చుట్టుపక్కల గ్రామాల్లో గాలించారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం చెరువు వైపు వెళ్లిన స్థానికులకు మృతదేహం చెరువులో తేలియాడుతో కనిపించింది. దీంతో సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు నౌపడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుని కోడలు కనకమ్మ ఇచ్చిన ఫిర్యాదుపై ఏఎస్ఐ మెట్ట చంద్రరావు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బాలలతో స్నేహపూర్వకంగా మెలగాలి : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర - శ్రీకా కుళం స్పోర్ట్స్/క్రైం : బాలలతో స్నేహ పూర్వకంగా మెల గాలని బాలల రక్షణ, హక్కుల కోసం పనిచేసే చైల్డ్ లైన్, ఇతర విభాగాల ప్రతినిధులకు జిల్లా ఎస్పీ సూచించారు. సోమ వారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాలల దినోత్సవం పురస్కరించుకొని చైల్డ్ లైన్ విభాగం ప్రతి నిధులు ఎస్పీను మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. ఈ క్రమంలో ఈ నెల తేదీ 13 నుంచి 21 వరకు చైల్డ్ చైల్డ్ లైన్ సే దోస్తు అనే కార్యక్రమంలో భాగంగా చైల్డ్ లైన్ సంస్థ నిర్వహించనున్న వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా బాలులు రక్షణ, హక్కులు పరిరక్షణ, స్నేహపూర్వకంగా మెల గాలని ఉద్దేశంతో ప్రచురించిన చైల్డ్ చైల్డ్ లైన్ సే దోస్త గోడపత్రికను జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ ఎం.సింహాచలం, కోలబో కోఆర్డినేటర్ పి.హేమలత, ఏహెచ్ టు యు ఎస్ఐ కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

- కానిస్టేబుల్ కుటుంబానికి నగదు చెక్కులు అందజేసిన ఎస్పీ జి.ఆర్ రాధిక. కుటుంబానికి అండగా ఉంటాం నిర్భయంగా ఉండండని బాధిత కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. టెక్కలి పోలీసు స్టేషన్ నందు కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తి స్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కాని స్టేబుల్ ఎస్. మల్లేశ్వరరావు సతీమణి లలిత కుమారి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రభు త్వం నుంచి మంజూరైనా విడో, ఫ్లాగ్ ఫండ్, 50 వేల రూపాయలు. నగదు చెక్కు లను అందజేశారు.

విద్యార్థులలో పోటీతత్వం అవసరం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : విద్యా ర్థులలో అభి లష ణీయ మైన పోటీ తత్వం అవసరమని ఏసీబీ డిఎస్పీ బివిఎస్- ఎస్. రమణమూర్తి అన్నారు. విద్యార్థులకు ఏసీబీ ఆధ్వర్యంలో కేశవ రావుపేట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ఆయన సోమవారం బహు మతులను, ధృవ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖలపై విద్యార్థులు పూర్తిస్థాయి అవగాహన పెంపొ ందించుకొని భవిష్యత్తులో రాణించాలని సూచించారు. పాఠశాల స్థాయిలో నిర్వహించే అన్ని పోటీల్లో ప్రతి విద్యార్థి భాగస్వామ్యం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పోటీల్లో ప్రధమ, ద్వితీయ, తృతీయ బహు మతులు గెలుపొందిన అన్నెపు జాహ్నవి, గురుగుబిల్లి మౌనిక, వావిలపల్లి కావ్య లను అభినందించారు. ఈ కార్యక్రమానికి పాఠ శాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పారుపల్లి శ్రీనివాసరావు సమన్వయకర్తగా వ్యవహరించారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎంవి రమణ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,రాష్ట్ర డెమోక్రటిక్ పి.ఆర్,టి, యు, బిఉపాధ్యాక్షులు గురుగుబెల్లి దామోదర్ రావు, ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

వంశధార నీరు చివర భూములకు అందివ్వాలి

విశాలాంధ్ర - పలాస : వంశధార నది నీరు చివర భూములకు అందివ్వాలని సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ నాయకులు బొడ్డు వాసుదేవరావు, సిపిఐ నాయకులు బమ్మిడి ఆనందరావులు కోరారు. సోమవారం వంశధార డి.ఈ కార్యాలయంలో సూపరిటెండెంట్ పి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వంశధారలో సగటున 18 వేల క్యూసెక్కుల నీరు వృదాగా సముద్రం పాలవుతుందని, 2,400 క్యూసెక్కుల నీరు రైతులకు అందించే స్థితిలో పాలకులు లేరని అన్నారు. రైతు ప్రభుత్వమని ఆర్భాట ప్రచారం తప్పా రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు. వంశధార నీరు సరిగ్గా అందకపోవడంతో వరుసుగా నాలుగేళ్లుగా కరువు వలన రైతులు అప్పులు పాలై వ్యవసాయానికి దూరమై వలసలబాట పడుతున్నారని అన్నారు. దీనికితోడు కుంటలో, వాగులో, చెరువుల్లో నీరుతో పండించే పంటలకు కూడా సుడిదోమ, అగ్గి తెగులు సోకి నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో మండల చంద్రయ్య, దుబ్బ భాస్కరరావు, వంకల అప్పయ్యలు పాల్గొన్నారు.

కులం పేరుతో దూసించిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం కలెక్టరేట్ : ఎస్సీ కులానికి చెందిన మేము తర తరాలుగా బాగు చేసుకుంటున్న పొలం వరి సాగు కోసం, మా గ్రామ చెరువునుంచి మోటారుద్వారా నీరుపెట్టుకుకుంటుంటే పోలానికి నీరు ఇవ్వకుండా కులంపేరుతో తిట్టి నానా దుర్భాషలాడిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, పలాస మండలం, రెంటికోట గ్రామానికి చెందిన చల్లా ఎర్రమ్మ సోమవారం స్పందనలో ఫిర్యాదు చేశారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం. వారసత్వంగా వచ్చే భూమిలో పంటలు వేసుకుంటూ జీవిస్తున్నామని, ఎప్పటిలాగే నా వరి సాగుకు నీరు పెడుతుంటే ఆ గ్రామ సర్పంచ్ శానసపూరి తిరుమలరావుతోపాటు ఎం. పాల్గుణ, ఎం. వెంకటరావులు గత నెల 23వ తేదీన నా మోటారును ఆపు చేయించి కులంపేరుతో తిట్టి నానా దుర్భాషలాడారని, నీరందక వరి పంట నష్టపోయిందని, కులం పేరుతో తిట్టిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి, నా పొలానికి నీరందేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈమె వెంట డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపి ఉన్నారు.

'జగనన్న ఇళ్లు - పేదలందరికీ కన్నీళ్లు'

విశాలాంధ్ర - రేగిడి : జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు పిలుపు మేరకు సోమవారం రాజాం నియోజకవర్గ, రేగిడి ఆమదాలవలస మండలంంలోని ఉంగరడ మెట్ట వద్ద ఉన్న జగనన్న కాలనీ ఇల్లును జనసేన పార్టీ రాజం నియోజకవర్గం ఇంచార్జ్ ఎన్ని రాజా ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఇళ్లు - 'పేదలందరికీ కన్నీళ్లు' ని ధ్వజమెత్తారు. మౌలిక వసతులు లేని ప్రాంతంలో పేదలకు ఇళ పట్టాలిచ్చి నిర్మాణం చేయాలని చేతకాని ప్రభుత్వానికీ బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని ఇకనైనా పేదల గృహాలు ప్రభుత్వమే కట్టించాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

పుస్తకాలతోనే విజ్ఞానం : తహశీల్దార్ లావణ్య

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : చదవడం అలవాటు చేసుకున్న వ్యక్తులకు వివిధ అంశాల పట్ల జ్ఞానం పెరుగుతుందని మండల తహశీల్దార్ ఎం.లావణ్య అన్నారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను స్థానిక శాఖా గ్రంథాలయంలో ఆమె సోమవారం జ్యోతి ప్రజ్వాలనతో ప్రారంభించారు. లైబ్రేరియన్ పూర్ణచంద్ర బెహరా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతు గ్రంథాలయాలను తరచూ సందర్శించడం ఓ గొప్ప అలవాటని, ప్రయాణాల్లో పుస్తకాలను తోడుగా ఉంచుకుంటే మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ శ్రావణ్, సర్వేయర్ తవిటినాయుడు పాల్గొన్నారు.

రెండు విడతల్లో ఏపీఎన్జీవో తాలూకా ఎన్నికలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జిల్లాలో తాలూకాలకు సంబంధించి ఏపీఎన్జీవో సంఘాల ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు సంఘ జిల్లా అధ్యక్షుడు, ఎన్నికల అధికారి హను మంతు సాయిరాం వెల్లడించారు. ఈ నెల 27వ తేదీ, డిసెంబర్ 4వ తేదీన ఎన్నికలు జరపనున్నట్లు ఆయన సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇందులో ఆమదాలవలస, పాలకొండ, కొత్తూరు, పాతపట్నం, హిరమండలం, టెక్కలి, ఇచ్ఛాపురం, సోంపేట, పలాస, కోటబొమ్మాళి తాలూకా యుని ట్లకు ఈ నెల 27న, అదేవిధంగా పొందూరు, రణస్థలం, శ్రీకాకుళం టౌన్ యూనిట్ల ఎన్నికలు డిసెంబర్ 4న నిర్వహించనున్నామని ఆయన వివరించారు. ఈ ఎన్నికలకు సంబంధించి ఆమదాలవలస, పాలకొండ, కొత్తూరు, పాతపట్నం, హిరమండలం యూనిట్లకు ఈ నెల 18వ తేదీ నామినేషన్ల దాఖలు, 19న ఉపసంహరణ ఉంటాయని, అదే విధంగా టెక్కలి, ఇచ్ఛాపురం, సోంపేట, పలాస, కోటబొమ్మాళి యూని ట్లకు 19 తేదీ నామినేషన్ల దాఖలు, 20న ఉపసంహరణకు తేదీలు ఖరారు చేసామని ఆయన తెలిపారు. రెండవ విడత ఎన్నికలకుకు సంబంధించి పొందూరు, రణస్థలం, శ్రీకాకుళం టౌన్ యూనిట్లకు ఈనెల 27వ తేదీ నామి నేషన్ల దాఖలు, 28న ఉపసంహరణకు షెడ్యూల్ విడుదల చేసినట్లు సాయిరాం పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో సంఘ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సిమెంట్ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం మాకన్నపురంలో 15వ ఆర్థిక సంఘం నిధులతోకొర్రాయి వీధిలో 110 మీటర్ల సిమెంట్ రహదారి నిర్మాణానికి సర్పంచ్, మండల టీడీపీ అధ్యక్షుడు మద్దిల నాగేశ్వరరావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌సర్పంచ్ తడకల హేమరాజు, నల్ల శ్యామలరావు, బైరాగి, మల్లా ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డా.రమేష్, కుమారుడు మృతి

విశాలాంధ్ర - పలాస / వజ్రపుకొత్తూరు / నందిగాం : జాతీయ రహదారి నందిగాం మండలం పెద్దినాయు డుపేట వద్ద సోమవారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో పలాస ప్రభుత్వా సుపత్రి సూప రిటెండెంట్ మడియా రమేష్‌తో పాటు ఆయన కుమారుడు సంకల్ప్ మృతి చెందగా భార్య డాక్టర్ ప్రసన్నలక్ష్మీ, కుమార్తె స్థైర్యాలకు తీవ్ర గాలయాల య్యా యి. వజ్రపుకొత్తూరు మండలం అమలపాడు గ్రామానికి చెందిన డాక్టర్ రమేష్ ఆదివారం కుటుంబంతో సహా విశాఖపట్నం వెళ్లారు. అక్కడ పని ముగించుకొని రాత్రి పలాసకు కారులో వస్తుండగా పెద్ది నాయుడుపేట వద్ద కారు అదుపు తప్పి డివైజర్‌ను ఢీ కొనడంతో సంఘటన స్థలం వద్దే తండ్రి, కుమారుడు మృతి చెందగా భార్య, కుమార్తెలు తీవ్ర గాయాలతో అపస్మాకర స్థితికి చేరుకున్నారు. సమాచారం తెలుసుకున్న వెంటనే జాతీయ రహదారి పెట్రోలింగ్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మెరుగైన చికిత్స కోసం క్షతగాత్రులను విశాఖ పట్నంకు తరలించారు. గ్రామానికి చెందిన డాక్టర్ రమేష్ మృతి చెందడంతో అమలపాడు గ్రామంలో విషాదచాయలు అలుము కున్నాయి. సోమవారం జరిగిన అంత్యక్రియలకు రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మాజీ చైర్మన్ కోత పూర్ణ చంద్రరావు, ఉప్పరపల్లి ఉదయ కుమార్, పాలిన శ్రీనివాసరావులు హాజరై కుటుంబాన్ని పరామర్శించి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. .

మల్లిఖార్జున ఖర్గే ఎన్నిక పట్ల హర్షం

విశాలాంధ్ర - శ్రీకా కుళం స్పోర్ట్స్/క్రైం : ఏఐసీసీ అధ్య క్షుడు మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, పార్టీనకు పూర్వ వైభవం వస్తుందని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు నాగభూషనరావు తెలిపారు. ఈ మేరకు నగరంలోని స్థానిక ఇందిరా విజ్ఞాన్ భవన్లో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడుగా మల్లిఖార్జున ఖర్గే ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసిన అభినందన సభలో నాగభూషనరావు మాట్లాడారు. పార్టీనకు పూర్వవైభవం వస్తుందని, ఖర్గే నాయకత్వంలో పనిచేస్తామని, రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కాంగ్రెస్‌పార్టీలోని అన్ని అనుబంధ సంఘాలతో కలిసి పనిచేస్తామని తెలిపారు. ఏఐసీసీ జనరల్ సెక్రటరి బమ్మిడి గంగాధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై అపోహ ఉండేదని, కేవలం గాంధీ వారసులే నాయకత్వ పగ్గాలు చేపడతారని, అలాంటి వాటిని పక్కనపెట్టి నేడు ఖర్గే ఎన్నిక కావడం విమర్శలు చేసేవారికి చెంప పెట్టు అని చెప్పారు. మహిళా అధ్యక్షురాలు కెవిఎల్ ఎస్ ఈశ్వరి మాట్లాడుతూ ఖర్గే నాయకత్వంలో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. మహిళా విభాగాన్ని మరింత బలోపేతాన్ని చేయడానికి క్రియాశీలకంగా పని చేసేవారికి అవకాశాలు కల్పిస్తామని ఉపాధ్య క్షురాలుగా విక్కా సూర్య కుమారిని నియమించినట్లు తెలిపారు. రాష్ట్రానికి ప్రధాని వస్తే రాష్ట్ర సమస్యలపై నిలదీయ కుండా విజ్ఞప్తులు చేయడం సరికాదని విమర్శించారు.

క్విజ్ పోటీల విజేత తేలుకుంచి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని సమగ్ర శిక్ష జే.ఏ.సి ఆధ్వర్యంలో స్థానిక ఒఢియా ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్విజ్ పోటీల్లో మున్సిపాలిటీ, మండలంలో పరిధిలోని 46పాఠశాలలకు చెందిన బృంధాలు పాల్గొనగా తేలుకుంచి పాఠశాల బృంధం విజేతగా నిలిచింది. సోమవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన బాలల దినోత్సవ కార్య క్రమానికి ఎం.ఈ.ఓ కె. అప్పారావు ముఖ్య అతిధిగా హాజరై ప్రథమ స్థానంలో నిలిచిన తేలుకుంచి, ద్వితీయ స్థానంలో నిలిచిన సన్యాసిపుట్టుగ ప్రాథమి కోన్నత పాఠశాల, తృతీయ స్థానం పొందిన కొళిగాం ప్రాథమిక పాఠశాల, నాల్గవ స్థానంలో నిలిచిన పూర్ణాటకం ప్రాథమిక పాఠశాలల బృంధాలకు బహుమతులు, ధృవీకరణ పత్రాలు అందజేసారు. జే.ఏ.సి అధ్యక్షులు యు.కామేష్ పాల్గొన్నారు.

ఆర్‌సిఐ కమిటీ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ సందర్శన

విశాలాంధ్ర - ఎచ్చర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూని వర్సిటీనీ సోమవారం రిహేబిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఆర్‌సిఐ) సభ్యులు సందర్శించారు. వర్సిటీలోని స్పెషల్ బిఈడి రెండేళ్ల కాలవ్యవధి కోర్సు ఆర్ సి ఐ గుర్తింపు కొనసాగించేందుకు ఈ కమిటీ పరిశీలించింది. త్రివేంద్రం (కేరళ) కు చెందిన కమిటీ బృందం వర్సిటీలో కోర్స్ నిర్వహణకు కావలసిన మౌలిక సదుపాయాలు, వసతులు ఏ మేరకు ఉన్నాయన్న అంశాలను పరిశీలించారు. గ్రంథాలయం, హాస్టల్ గదులు, లేబ్ లను క్షుణ్ణంగా చూశారు. అధ్యాపకుల విద్యార్థ తలను వారి నైపుణ్యాలను తనిఖీ చేశారు. వర్సిటీలో స్పెషల్ బిఈడి కోర్సు నిర్వహణ పట్ల కమిటీ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. వర్సిటీలో 2009లో ప్రారంభించిన ఈ కోర్సునకు 2021 వ సంవత్సరం వరకు ఆర్ సి ఐ గుర్తింపు ఉంది. దీంతో ఈ కోర్సు గుర్తింపు కొనసాగింపునకు ఆర్సిఐకు వర్సిటీ అధి కారులు దరఖాస్తు చేసిన మేరకు కమిటీ సందర్శించింది. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ సిహెచ్ఏ రాజేంద్ర ప్రసాద్ బోధనా సిబ్బంది డాక్టర్ ఎన్ శ్రీనివాస్, డాక్టర్ హను మంతు సుబ్రహ్మణ్యం, డాక్టర్ జే ఎల్ సంధ్యారాణి, డాక్టర్ ఎన్వి స్వామి నాయుదు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావైద్యశాలలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి ప్రజల వద్దకు వైద్యసేవలు అందించే క్రమం చేపట్టిందని దీనిని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని అక్కయ్యవలస సర్పంచ్ సుంకరి జనార్ధనరావు అన్నారు. అయన సోమవారం మండలం అక్కయ్యవలస గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక వైద్యం కోసం ఎవ్వరు కోటబొమ్మాళి మండల కేంద్రానికి వెళ్ళాల్సిన పనిలేదని, ఇక్కడ డాక్టర్లు నిత్యం అందుబాటులో ఉంటారని ఇక్కడకు వచ్చి ఉచితంగా వైద్యం చేయించుకోవాలని, ఉచితంగా మందులు కూడా అందజేస్తారని అయన సూచించారు. అనంతరం వైద్యులు పలువురు రోగులకు ఉచితంగా వైద్యం చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీఓ డి.హిమ, వైద్య సిబ్బంది నీలవేణి, సుశీల, సూర్యనారాయణ, ఉపాధ్యాయులు షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సచివాలయం సందర్శన

విశాలాంధ్ర - కంచిలి : మండలంలోని కొక్కిలి పుట్టుగ, మండపల్లి సచివాలయాలను స్థానిక ఎంపీడీవో చల్ల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ పైల దేవదాసు రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డులు పరిశీలించి, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. కొక్కిలి పుట్టుగ పంచాయతీ పరిధిలో మంగళవారం నిర్వహించబోయే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అలాగే మండపల్లిలో నిర్మిస్తున్న రైతు భరోసా కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంతబొమ్మాళి పంచాయతీలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా సోమవారం సంతబొమ్మాళి గ్రామపంచాయతీ పరిధి లో పలు గ్రామాల్లో, ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు నిర్వహించారు. ఈ పంచాయతీ లో శివరాంపురం, నగిరిపేంట తో పాటు పలు గ్రామాల్లో చెత్త ఎట్టి వేయించారు. మురికి కాలువలు పై కప్పులుతిసి, పూడిక తీయించారు. అలాగే సంతబొమ్మాళి లో కళింగ వీధి లో వార్డ్ నెంబర 1 పరిధిలో గల మంచినీటి హ్యాండిల్ బోరు, గత కొన్ని రోజులుగా రిపేర్ లో ఉండడంతో సమస్య పరిష్కారం చేసినట్లు సర్పంచ్ కళింగపట్నం లక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా వైద్యులు కళింగపట్నం అప్పారావు, ఆయా వీధుల వార్డు సభ్యులు, వలంటీర్లు ప్రజలు ఉన్నారు.

పేదలకు అండగా టీడీపీ : కొండాశంకర్

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : రాష్ట్రంలో పాలక పక్షం అరాచక తీరును ప్రజలు గమనిస్తున్నారని తెలుగుదేశం పార్టీ బి.సి.సాధికారత సాధన కమిటీ కన్వీనర్ కొండా శంకర్ అన్నారు. కొండా శంకర్ జన్మదినోత్సవాన్ని సోమవారం టాక్సీ, ఆటో యూనియన్లు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 100 మంది పేద మహిళలకు రేషన్ సరుకులు, చీరలు అందజేసారు. కేక్ కట్ చేసి సన్నిహితులతో ఆనందాన్ని పంచుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు పేదలకు అండగా ఉంటుందని, ప్రజలు మరింత మద్దతు ఇవ్వాలని కోరారు.

లక్కివలసలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం లక్కివలస లో, దయాబెటస్ డే సందర్భంగా,బోరుభద్ర గంగాధర్ క్లినిక్ ఆధ్వర్యంలో, డాక్టర్ మాతల ఆనందరావు , డాక్టర్ మాతల విశ్వనాద్, మరియు మెడికవేర్ హాస్పిటల్స్ వారి అద్వర్యంలో, సోమవారం మెగా ఉచిత వైద్య శిబిరం ఘనంగా జరిగింది. ఈ శిబిరంలో 287 మంది రోగులుకు, వైద్యులు ఉచితంగా ఆరోగ్య తనికీలు నిర్వహించారు. 137 మందికి ఈ.సి.జి లు, 106 మందికి రక్తపరిక్షలు నిర్వహించారు. అందరికి ఉచితంగా నాణ్యమైన మందులు సరఫరా చేశారు. ఇంత పెద్ద స్థాయిలో మెడికల్ క్యాంప్ విజయవంతం చేయడానికి కృషిచేసిన, ప్రతి ఒక్కరికి పరిసర గ్రామ ప్రజలకు డాక్టర్స్ ఆనందరావు, విశ్వనాథం లు కృతజ్ఞతలు తెలియజేశారు.

గల్లంతయిన యువకుని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - ఎచ్చర్ల : పిక్నిక్ కోసమని వెళ్లి సరదాగా దిగిన ఇద్దరు యువకులు బుడగట్లపాలెం తీరంలో ఆదివారం గల్లంతయిన విషయం తెలిసిందే. ఎచ్చెర్ల మండలం ఫరీద్ పేట గ్రామానికి చెందిన వెండి తేజేశ్వరరావు (19) లావేరు మండలం మురపాక పంచాయతీ చెల్లయ్య అగ్రహారం గ్రామానికి చెందిన కలమట ప్రసాదరావు (16) లు గల్లంతైన విషయం విధితమే.. ఇందులో తేజేశ్వరరావు మృతదేహం బుడగట్లపాలెం కొత్త ముక్కాం మధ్యలో సముద్ర తీరం వడ్డుకు సోమవారం చేరుకుంది. పిక్నిక్ కోసం వెళ్లిన తేజేశ్వరరావు శవంగా మారడంతో స్వగ్రామమైన పరిధ్ పేటలో విషాదఛాయలు అలముకున్నాయి. కొడుకును మృత్యువు కాటేయడంతో ఆమె కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. కూలీ పనులు చేసుకుంటూ బతుకు నెట్టుకొస్తున్న కుటుంబానికి ఆసరాగా గ్రామస్తులు చందాలు వసూలు చేసి పార్థీవదేహానికి అంత్యక్రియలు పూర్తి చేశారు.

నవభారత నిర్మాత నెహ్రూ

విశాలాంధ్ర - రేగిడి : నవభారత నిర్మాత పండిట్ జవహర లాల్ నెహ్రూ అని రేగిడి గ్రంథాలయ అధికారి బివి రమణమూర్తి, ఎంపీడీవో గన్నవరపు కాశీ విశ్వనాథ రావు లు అన్నారు. సోమవారం బాలల దినోత్సవాన్ని స్థానిక గ్రంథాలయ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెహ్రూ భారత ప్రణాళికా సంఘంన్ని నెలకొల్పి, 1951 లో మొదటి పంచ-వర్ష ప్రణాళికను రచించి, అందులో పారిశ్రామిక , వ్యవసాయ రంగాలలో ప్రభుత్వ పెట్టుబడులను పొందుపరిచారని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తోపాటు మండల పరిషత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం : నగరంలోని ఎల్ఐసి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి అదేవిధంగా నెహ్రూ జయంతిని నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి నెహ్రూ, రంగనాథన్ చిత్రపటానికి పూల మాల వేసి అంజలి ఘటించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె శివ శంకర్ మాట్లాడుతూ నేటి యువత నెహ్రూ వంటి గొప్ప వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు, వారోత్స వాలలో భాగంగా కళాశాలలో ఈ వారం రోజులు చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వ పోటీలు,పుస్తక ప్రదర్శన నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకట అప్పారావు, ఎన్ఎస్ఎస్ ఎపిఓ మజ్జి శ్రీనివాస రావు, లైబ్రేరియన్ కమల్ కుమార్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని ఇందిరా విజ్ఞాన్ భవన్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం ఏర్పడిన తర్వాత నెహ్రూ ప్రధానిగా భారతదేశానికి ఎన్నుకోవడం జరిగిందని, అనంతరం ఆయన చనిపోయే వరకు అన్ని రంగాలను అభివృద్ధి పదంలో నడిపించారన్నారు. ఈ కార్యక్రమంలో సనపల అన్నాజీరావు, దేశేళ్ల గోవింద మల్లిబాబు, అంబటి కృష్ణారావు, రెల్ల సురేష్, పైడి నాగభూషణరావు, కె.వి.ఎల్. ఎస్.ఈశ్వరి, మంత్రి నరసింహమూర్తి, పైడి బుజ్జి బాబు మొదటి వారు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : నెహ్రూ గొప్ప విద్యావేత్తని, తన సంపదనంతటిని స్వాతంత్ర్య పోరాటానికి త్యాగము చేసిన గొప్పత్యాగశీలి అని దండుగోపాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు పి.జానకిరామయ్య అన్నారు. బాలల దినోత్సవం సంద ర్భంగా ఆయన, ఆవరణలో ఉన్న నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అలాగే రాధా కృష్ణన్, గాంధీ, అబ్దుల్ కలాం, వివేకానంద విగ్రహాలకు ఆయన పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మీ కాంతం, భవాని, లక్ష్మి, చంద్రశేఖర్, సూర్య కాంతం, సునీత, పార్వతి, అరుణశ్రీ, ఉమ, చిన్నారావు, రాము, మార్కండేయులు, సీఆర్పీ గిరి, రోజా, దయాసాగర్, శివ, పాటశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: పుస్తకాలు మంచి నేస్తాలని, పుస్తకాలు చదువడం వలన మనిషి విజ్ఞానవంతులవుతారని వజ్రపుకొత్తూరు మండల వైసీపీ అధ్య క్షులు పి.గురయ్యనాయుడు అన్నారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోనే ప్రతి మనిషి ఉన్నతస్థాయికి చేరుతారని, చదువుతోనే అభివృద్ధి చెందారని అన్నారు. 14 నుంచి 20వ తేదీ వరకు జరిగే వారోత్సవాల్లో సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయం అధికారి పి.పోలయ్య, బమ్మిడి మోహనరావు, నెయ్యిల సూరి, ఇప్పిలి హేమసుందరరావులు పాల్గొన్నారు.

మందస: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం స్థానిక గ్రంథాలయంలో ప్రారంభమయ్యాయి. గ్రంథాలయ వారోత్సవాలు ప్రత్యేకత, అమరజీవి జవహర్‌లాల్ నెహ్రూ త్యాగాలను, భారత దేశానికి చేసిన సేవలను సర్పంచ్ చెరుకుపల్లి ఎల్లమ్మ లక్ష్మణరావులు వివరించారు. క్యాక్రమంలో జెడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు, ఉపాధ్యాయులు సాంభమూర్తి, ఫిజికల్ డైరెక్టర్ రవికుమార్ మహంతి, గ్రంథాలయం పాలకులు జె.విజయలక్ష్మీ, సహాయకులు మోహనరావు, పి.వో సంతోష్ మహరణ, సంఘ సేవకులు ఎం.నాగేశ్వరరావులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు.

కాశీబుగ్గ : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 17వ వార్డులో 55వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాలు, ప్రపంచ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో శ్రీనివాస్, ఎంపీడీవో రమేష్ నాయుడు, కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్‌లు పాల్గొని నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం గ్రంథాలయం గొప్పతనం నుంచి బాలల దినోత్సవం గురించి వివరించారు. కార్యక్రమంలో పిన్నింటి ఈశ్వరరావు, డొక్కరి రాజారావు, బి.వెంకటరావు, శ్రీనివాసరావు

సోంపేట : సమాజానికి విజ్ఞానాన్ని పంచే గ్రంథాలయం ఒక దేవాలయం వంటిదని దాన్ని ప్రతి ఒక్కరు ఆరా ధించాలని బారువ మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎర్ర రజనీకుమారి అన్నారు. బారువలో గ్రంథాలయ వారోత్సవాలు లైబ్రేరియన్ ఎం.ధర్మారావు ఆధ్వర్యంలో సోమవారం నుంచి ప్రారంభం కాగా ఈ వారోత్సవాలను సర్పంచ్‌తో పాటు పంచాయతీ కార్యద ఈ సందర్భంగా న్యూస్‌పేపర్ రీడింగ్ పోటీల్లో విద్యార్థులు మంచి నైపుణ్యత కన బరిచారు. మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నరసన్నపేట : పట్టణంలోని శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్, సత్యవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఈదులవలసలోని మోడల్ స్కూల్‌లో సోమవారం భారత ప్రథమ ప్రధాని, జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా నెహ్రూ చిత్రపటానికి చిన్నారులతో పూలమాలలు వేయించి, ఉపాధ్యాయులు నివాళులర్పించారు. ఈ సంధర్భంగా నిర్వహించిన పలు క్రీడల్లో విజేతలైన చిన్నారులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వెలమల భాస్కరరావు, బోర రామారావు, పాగోటి లక్ష్మీ, తర్ర సత్యన్నారాయణ, సత్యవరం జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు, బి.కేశవరావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, పైడి ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఎన్‌పేట : లక్ష్మినర్సుపేట గ్రామం నందు లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్ గ్రంథాలయా సంఘం శ్రీకాకుళం జిల్లా కమీటి సభ్యుడు, కన్వీనర్ లయన్ డా॥ఎంకె.మిశ్రో ఆధ్వర్యంలో స్థానిక పాఠశాల మరియు స్థానిక శ్రీజగన్నాధ గ్రంథాలయం నందు బాలల దినోత్సవం మరియు గ్రంథాలయా వారోత్సవాలు నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా మిశ్రో నెహ్రూ గారి విశేషాలు మరియు గ్రంథాలయ పఠనము కల్గు ప్రయోజనము గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంనందు గ్రామ ఉపసర్పంచ్ అశోక్‌పాణిగ్రాహి, ప్రధానోపాధ్యాయులు జె.ఎం పాత్రో, ఉమెన్ వెల్పెర్ సెక్రటరీ భాగ్యలక్ష్మి వెల్ఫెర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, ఉపేంద్ర,అంగన్వాడి టీచర్లు, విజయలక్ష్మి మరియు విద్యార్థి - విద్యార్థీనులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి - విద్యా ర్థీనులకు పెన్నులు, పెన్సిల్, చాక్లెట్లలను అందజేసారు.

పొందూరు : మండలంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. లోలుగు, పొందూరు, రాపాక, బురిడీ కంచారం గ్రామంలో ఆయా గ్రామ సర్పంచులు మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలల వేసి జ్యోతి ప్రజ్వాలతో గ్రంథాలయ వారో త్సవాలు ఘనంగా ప్రారంభించారు. లోలుగు గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకొని మండల జడ్పిటిసి లోలుగు కాంతారావు మాట్లాడుతూ బాలల ప్రగతికి గ్రంథాలయ పుస్తకాలు చదువుకోవాలని తద్వారా మేధాశక్తి పెంపొంది ంచుకోవాలన్నారు. ఎంపీటీసీ ఎల్ లక్ష్మీనాయుడు, రాష్ట్ర శాలివాహన డైరెక్టర్ వీరాస్వామి, లోలుగు రామి నాయుడు, లోపింటి అప్పారావు, లైబ్రరీన్ కళ్యాణి, స్థానిక యంగ్ స్టార్ యూత్ క్లబ్ సౌజన్యంతో నిర్వహించే కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మి, యూత్ క్లబ్ గౌరవ అధ్యక్షులు బాస ఆనందమోహన్ తదితరులు పాల్గొన్నారు.

భామిని : పుస్తక పఠనంతో మేధశక్తి పెంపొందించుకోవాలని ఎం.పి.డి.వో గోర్లే కృష్ణారావు అన్నారు. ఈ మేరకు గ్రధాలయా ధికారిని సునీత అధ్యక్షతన సోమవారం నిర్వహించిన 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఆయన చేతుల మీదుగా ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనంతో మేధ శక్తిని పెంపొందించుకొనెందుకు గ్రంథాలయాలు దోహదపడతాయని విద్యార్థులు నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి బిడ్డిక తులసి, హై స్కూల్ హెచ్. ఎం శ్రీ రామ్, వలురౌతు శ్రీరాములు, బిడ్డిక కృష్ణారావు, పెద్దిన సన్యాసి రావు, రవిమహా పాత్రో తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: మండల కేంద్రంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ముందుగా సరస్వతి దేవి పటానికి జవహర్లాల్ నెహ్రూ పటానికి బి రమణ, సర్పంచ్ ఎస్ కిరణ్ కుమార్, తహశీల్దార్ రణస్థలం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆ చిత్రపటాలకు ఎంఈఓ త్రినాధ రావు, ఎంపీడీవో ధనుంజయ్ పూలమాలలు వేశారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి సి అర్ పి మురళి కృష్ణ గారు గణిత ఉపాధ్యాయులు సిహెచ్ సుశీల గారు సాంఘిక ఉపాధ్యాయులు ,రామారావు ఫిజికల్ సైన్స్ ఉపా ధ్యాయులు ఆర్ ధర్మారావు ,విశ్రాంతి ఉద్యోగులు, పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం కలెక్టరేట్ : గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఎం.వి.పద్మావతి పేర్కొన్నారు. నగరంలోని హడ్కో కాలనీ బలగ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ప్రపంచం గురించి సులువుగా తెలుసుకునేందుకు గొప్ప మార్గం గ్రంథాలయమన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏపీడబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొంక్యాన వేణుగోపాల్ మాట్లాడుతూ పుస్తక పరిజ్ఞానం - పెంపొందించుకోవడం ద్వారా పోటీ ప్రపంచంలో రాణించేందుకు . గ్రంథాలయ సిబ్బంది అనిత, ఎన్నారై పైడి రమణ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి అతిథులు పూలమాలలు వేశారు. జాతికి నెహ్రూ అందించిన సేవలను కొనియాడారు.



పోలాకి : విద్య అనేది గురితోనే సాధన జరగాలని అరుణోదయ స్కూల్ డైరెక్టర్ శ్రీరామమూర్తి అన్నారు. సోమవారం అరుణోదయ విద్యా సంస్థ ప్రాంగణంలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. చదువు అనేది వ్యసనంగా ఉండాలని కొత్త అంశాలు నేర్చుకునే దిగ్నసా కలిగి ఉండే తత్వం విద్యార్థులకు ఉండాలని అన్నారు. నిత్యం ప్రోత్సహించే తత్వం గలవాడే గురువని అందుకు శిక్షణ పొందే తత్వం విద్యార్థి కలిగి ఉండాలని చెప్పారు. ముందుగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కంచుమోజు రామారావు ఉపాధ్యాయులు రవి కౌసల్య వందన లలిత గౌరీ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కవిటి: విజ్ఞాన భాండాగారాలు గ్రంథాలయాలు అని మేజర్ పంచాయతీ కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రమైన కవిటి గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి పూర్ణచంద్ర బెహర ఆధ్వర్యంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ పూడి లక్ష్మణరావు జ్యోతి ప్రజ్వలన చేసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పూడి నీలాచలం, ఎంపీటీసీ ప్రతినిధి దుద్ది ధర్మారావు, నురితమో బెహరా, బెందాలం రమణ,ఉపాధ్యాయులు మహేష్ కుమార్,పి బి ఎల్ కే శర్మ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బూర్జ: నవ భారత తొలి ప్రధాని నెహ్రూ జయంతి వేడుకలను ఆర్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిదిగా పాల్గొన్న ప్రాజెక్టు డైరెక్టర్ నూక సన్యాసిరావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యోద్యమ సమయంలో నెహ్రూ కీలక భూమిక పోషించారని అన్నారు. ఆయన సూచించిన పంచశీల సూత్రాలు ప్రపంచ దేశాలు పరిగణలోకి తీసుకొని ఆదరాభిమానాలు పొందాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ సిబ్బంది, చైల్డ్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు.



పాలకొండ: బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక శాఖా గ్రంథాలయలో ఛాచా నెహ్రూ చిత్రపటానికి ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, పార్వతీపురం మన్యం జిల్లా నాయకులు, పాలకొండ 13వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఎన్. భరత్‌భూషణ్‌రాజు, బాసూరు కాంతారావులు ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో 55వ గ్రంథాలయ వారోత్సవాలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థినీ, విద్యార్థులకు ఉపయోగకరంగాఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లుంబూరు గ్రామ సర్పంచ్ టి. ఉపేంద్రకుమార్, గ్రంథాలయ ఇన్‌చార్జి బి. గణేష్‌బాబు, సచివాలయ సిబ్బంది ఝాన్సీ, గ్రంథాలయ సహాయకుడు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.